నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

ఆదివారం 5 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 5, 2023
RANGAREDDY
పేజీలు : 12
PAGES


## నేడు ఆమనగల్లుకు..

# 'రామన్న' రాక



- ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొననున్న మంత్రి కేటీఆర్
- మంత్రి సమక్షంలో భారీ ఎత్తున బీఆర్ఎస్‌లో చేరనున్న వివిధ పార్టీల శ్రేణులు
- సభకు 50వేల మంది వచ్చేలా బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల సమాయత్తం..నేడు షాద్‌నగర్‌లోనూ మంత్రి రోడ్ షో
- ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
- అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపు

8

జయం కోసం జనంలోకి వెళుతున్న బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో దూసుకెళ్తున్నది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ ప్రజాదరణ పొందుతున్నారు. ప్రచారంలో భాగంగా ఆదివారం ఆమనగల్లులో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కేటీఆర్ హాజరై ప్రసంగించనున్నారు. మంత్రి సమక్షంలో వివిధ పార్టీల నుంచి వెయ్యి మందికి పైగా బీఆర్ఎస్‌లో చేరనున్నారు. 50వేల మందికిపైగా సభకు తరలించేలా బీఆర్ఎస్ శ్రేణుల సమాయత్తమవుతున్నారు. మంత్రి కేటీఆర్ పాల్గొంటున్న ప్రజా ఆశీర్వాద సభా ప్రాంగణాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. నేడు షాద్‌నగర్ పట్టణంలోనూ మంత్రి కేటీఆర్ రోడ్ షో ఉన్నట్లు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు.

– రంగారెడ్డి, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ)



ఆమనగల్లులో మంత్రి కేటీఆర్ పాల్గొనే ప్రజా ఆశీర్వాద సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



నాడు కరెంట్‌లేక ఎండిపోయిన పొలం

## కాంగ్రెస్ హయాంలో..

# కన్నీటి సేద్యం

### ఉమ్మడి రాష్ట్రంలో కరెంట్ కోతలు






- రాత్రిళ్లు విద్యుత్తు షాక్‌తో రైతుల మరణాలు.. కాలిపోయిన మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లతో ఇబ్బందులు.. విద్యుత్తుపై నిత్యం ధర్నాలు, ముట్టడులు
- స్వరాష్ట్రంలో కరెంటు కష్టాలకు చెక్ పెట్టిన సీఎం కేసీఆర్
- మండు వేసవిలోనూ కానరాని కోతలు.. విరివిగా సబ్ స్టేషన్లు, కేవీ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు
- జిల్లాలో 1,20,713 వ్యవసాయ కనెక్షన్లకు 24 గంటలు ఉచిత విద్యుత్
- రూ.138కోట్లతో కొత్తగా 27,516 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల ఏర్పాటు
- నిరంతర కరెంటుతో జిల్లాలో గణనీయంగా పెరిగిన సాగు విస్తీర్ణం

సెంటర్ స్ప్రెడ్‌లో..

కాంగ్రెస్ హయాంలో కరెంట్ కష్టాలు వర్ణనాతీతం. ఎప్పుడొస్తదో పోతదో తెల్వని కరెంట్‌తో బావుల వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఉండేది. ఏ అర్ధరాత్రో 2–3 గంటలు వచ్చే కరెంట్ వల్ల ఎందరో అన్నదాతలు విద్యుదాఘాతంతో మృత్యు ఒడికి చేరిన సంఘటనలు ఉన్నాయి. అరకొర విద్యుత్తు.. అందులోనూ లో ఓల్టేజీ సమస్యతో ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లు, స్టార్టర్లు తరచుగా కాలిపోయేవి. దీంతో ఎండిన పంటను చూసిన రైతన్నలకు... గుండెలు బరువెక్కి బాధను దిగమింగుకోలేక కోపోద్రిక్తులై రోడ్లపైకి వచ్చి ధర్నాలు, సబ్‌స్టేషన్లను ముట్టడించేవారు. కానీ.. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక సీఎం కేసీఆర్ రైతన్నలకు పెద్దదిక్కులా నిలిచారు. విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పును తీసుకొచ్చి కరెంట్ కష్టాలకు చెక్ పెట్టారు. నిరంతర విద్యుత్ సరఫరాతో వ్యవసాయం పండుగలా మారింది. విరివిగా సబ్‌స్టేషన్లు, కేవీ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడంతో మండు వేసవిలోనూ కరెంట్ కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా అవుతున్నది. రంగారెడ్డి జిల్లాలో రూ.138కోట్లను వెచ్చించి కొత్తగా 27,516 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో జిల్లావ్యాప్తంగా 1,20,713 వ్యవసాయ కనెక్షన్లకు 24 గంటలు ఉచిత విద్యుత్తును అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. నిరంతర కరెంటుతో జిల్లాలో గణనీయంగా సాగు విస్తీర్ణమూ పెరిగింది.

– రంగారెడ్డి, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ)



నేడు నిరంతర విద్యుత్‌తో కళకళలాడుతున్న వరి పంట

8



హర్షగూడ తండా.. ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

## కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారానికి కాలేజీ స్టాఫ్

- క్యాడర్ లేక కాలేజీ సిబ్బందిని రంగంలోకి దింపిన అభ్యర్థి
- స్వకార్యానికి వాడుకోవడం సరికాదంటున్న అధ్యాపక సంఘాలు
- విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జేఎన్టీయూ అధికారులకు విన్నపం
- కల్వకుర్తిలో వింత పరిస్థితి.. ముక్కున వేలేసుకుంటున్న జనం

8



## అభివృద్ధికి పట్టం కట్టండి

- విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం
- ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా
- విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి
- మహేశ్వరం మండలంలో విస్తృత ప్రచారం
- మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే
- తాండూరులోని యువ ప్రభంజన సభలో మంత్రి మహేందర్‌రెడ్డి

మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధిని చూసి మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం మండల పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహేశ్వరం నియోజక వర్గంలో రూ. 280 కోట్ల నిధులతో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. తాండూరులో నిర్వహించిన యువ ప్రభంజనం సభలో మంత్రి మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

– మహేశ్వరం/తాండూరు, నవంబర్ 4



మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి